## నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే

**తాండూరు టౌన్ జూన్17,ప్రభాతవార్త :** పేద ప్రజలకు ప్రయాణాల సులభం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి బస్సుల సంఖ్యను పెంచుతుందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తాండూరు ఆర్టిసి బస్సు డిపోలో కోత్తూరు వయా యాలాల్,దేవనూర్‌కు నూతన బసు సర్వీస్‌ను ఆర్టిసి అధికా రుల,ప్రజాప్రతినిధులో కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ చుట్టు పక్కల గ్రామాల ప్రజలు బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకో వాలని సూచించారు.



నూతన బస్ సర్వీస్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ప్లాటు స్థలం కబ్జా చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 17, ప్రభాత వార్త:** ప్లాటు స్థలం ఆక్రమించి ఇంటి నిర్మాణ పనులు చేపట్టిన కబ్జాదారుడిపై కేసు నమోదు చేసిన సంఘటన పోచారం ఐటీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. సీఐ రాజు వర్మ కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. బోడుప్పల్ దేవేందర్‌నగర్‌కు చెందిన బండ శ్యామల అనే మహిళ 2013లో పోచారం మున్సిపల్ అన్నోజిగూడ సత్యసాయి నగర్ కాలనీ సర్వేనెంబర్ 44లోని 241 ప్లాంటు వంద గజాల స్థలం కొనుగోలు చేసి హద్దురాళ్లు నాటింది. కాగా ఇటీవల తన స్థలం ప్రక్కనే గల సురేశ్ అనే వ్యక్తి తన స్థలం దాదాపు 60 గజాలు కబ్జాచేసి తన స్థలంలో కలుపుకుని ఇంటి నిర్మాణ పనులు చేపట్టినట్లు బాధితురాలు పేర్కొంది. తన స్థలం అక్రమణపై మహిళ సదరు వ్యక్తిని నిలదీయగా నీదిక్కున్న చోట చెప్పుకో అంటూ బెదిరింపులకు పాల్పడినట్లు బాధితురాలు పోచారం ఐటీ కారిడార్ పోలీసులకు ఫిర్యాదు చేసిందని తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు ప్లాటు స్థలం అక్రమణకు పాల్పడిన సురేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## ఉపాధ్యాయులు జిల్లా మెడికల్ బోర్డు వద్ద హాజరుకావాలి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** వికారాబాద్ జిలాల్లోని బదిలీ కొరకు అప్లై చేసుకున్న ఎస్ఎ,ఎస్‌జిటి, ఎల్‌పి, పిఈటి ,పిఎస్‌హెచ్‌ఎం ఉపాధ్యాయులందరూ 1-9-2023 నుండి 1-06-2024 వరకు ప్రిఫరెన్షియల్ కేటగిరి మరియు మెడికల్ కేటగిరి సంబంధించి ఏవైనా చేర్పులు చేసుకునే వారు మంగళవారం (నేడు) ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు తాండూరులోని జిల్లా మెడికల్ బోర్డు వద్ద హాజరై వారి యొక్క ధ్రువపత్రాలు పరిశీలన చేయించుకొని మెడికల్ బోర్డు ఇచ్చే ధ్రువీకరణ పత్రాన్ని వెంటనే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

### జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో విజేత చంద్రధన



విజేత జట్లకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**తలకొండపల్లి, జూన్17,ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెం ట్‌లో వివిధ గ్రామాల నుంచి 40జట్లు పాల్గొనడం జరిగింది. మొదటి బహుమతి 20,000, రెండవ బహుమతి 10,000 గా నిర్ణయించడం జరిగింది. చంద్రధన వర్సెస్ కేశంపేట రెండు జట్ల మధ్య పోటీ జరిగింది. చంద్రధన మొదటి స్థానంలో గెలువగా రెండవ స్థానంలో కేశంపేట గెలవడం జరిగింది. వీరికి బహుమతి కటికల శేఖర్ యాదవ్ మొద టి ప్రైజ్ మనీ చంద్రధన జట్టుకు 20,000 ఇవ్వగా, రెండో బహుమతి ఏ రవీందర్‌రెడ్డి 10,000 కేశంపేట జట్లుకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ భాను ప్రకాష్ వడ్డే అంకుష్ బంగారుగళ్ల జగన్ నరేష్ భరత్ శ్రీశైలం గౌడ్ ఆదర్శ్ పురుషోత్తం గౌడ్ సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

### ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**మేడ్చల్, జూన్ 17, ప్రభాతవార్త :** కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో నివాసముంటున్న బోరంఖోలా సంతోష్ (25) ప్రైవేట్ కంపనీలో ఉద్యోగం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆదివారం భార్యతో గొడువ పడి అర్ధరాత్రి ఇంటి నుండి బయలుదేరి వెళ్లిన అతను సోమవారం ఉదయం గ్రామంలోని రెడ్డి స్మశాన వాటికలోని చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసు కున్నాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని మార్చురీకి తరలించారు. ఈ మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### చెరువులోకి దూకి వివాహిత ఆత్మహత్య

**మేడ్చల్, జూన్ 17, ప్రభాతవార్త :** చెరువులోకి దూకి ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ పట్టణంలోని ఎరుకల బస్తీకి చెందిన శివలక్ష్మి సోమవారం మేడ్చల్ పెద్దచెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. సమాచారం మేరకు మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. కాగా కుటుంబ కలహాలో ఆమె ఆత్మకు కారణం ఉండోచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### యువకుడు అదృశ్యం

**మేడ్చల్, జూన్ 17, ప్రభాతవార్త :** ఊరికని ఇంటి నుండి వెళ్లిన ఓ యవకుడు అదృశ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్‌కు చెందిన సంఘం కుమార్ చౌదరి కుటుంబం మేడ్చల్‌లో నివాసముంటూ వ్యాపారం చేసుకుంటున్నారు. ఈ నెల 1న అతని కొడుకు శివాన్సు (18) యూపి నుండి మేడ్చల్‌కు వచ్చాడు.తిరిగి అతను ఈ నెల 14న ఊరికని వెళ్లడానికి మేడ్చల్‌లోని ఇంటి నుండి బయలుదేరి వెళ్లాడు. కాని అతను యూపీలోని ఇంటికి వెళ్లలేదు. అతని కోసం వెతికినా ఆచూకి లభించకపోవడంతో మేడ్చల్ పోలీ స్స్టేషన్‌లో అతని తండ్రి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీదర్ తెలిపారు.

### చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే

**వందపడకల ఆసుపత్రి కోసం రూ.17కోట్లు మంజూరు**

**చేవెళ్ల, జూన్ 17 ప్రభాతవార్త :** చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా డయాలసిస్ వార్డులో జరిగిన సంఘటన నేపథ్యంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య సోమవారం ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా డయాలసిస్ వార్డును పరిశీలించారు. సమస్య పరిష్కారానికి డయాలసిస్ వార్డులో వైద్య సేవలు కొనసాగుతున్నాయని వైద్యులు ఎమ్మెల్యేకు చెప్పారు. ఆసుపత్రిలోని ఇతర వార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చేవెళ్ల ఆసుపత్రి వంద పడకల ఆసుపత్రి కోసం రూ.17కోట్లు నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్లలోని అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.



ఆసుపత్రిలోని డయాలసిస్ వార్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

# సన్మార్గం చూపించేదే బక్రీద్

## ఈద్గాల వద్ద ముస్లీం సోదరుల ప్రార్థనలు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు



కొడంగల్‌లో ఈద్గాలో ప్రత్యేక సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లీం సోదరులు

**షాద్‌నగర్, జూన్ 17, (ప్రభాతవార్త) :** స్వార్థంతో కాకుండా నిస్వార్థంతో ఇతరులకు సహయం చేసే విధంగా జీవించేలా సన్మార్గం చూపించేదే ఈ బక్రీద్ ఇలాంటి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా ముస్లీం సోదరులు సోమవారం బక్రీద్ పండగను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. త్యాగానికి ప్రతిరూపంమైన ఈ బక్రీద్ వేడుకలను పురస్కరించుకొని ఈద్గాల వద్ద వారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపేందుకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, పార్టీలకు అతీతంగా వివిధ పార్టీల రాజకీయ నాయకులు అక్కడికి చేరుకొని ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండగను ముస్లీం సోదరులు అందరు సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం అస్సలామ్ అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఈ పండగను జరుపుకుంటారని ఆయన గుర్తు చేశారు. ఆ దేవుడిపై విశ్వాసంతో ప్రజలందరు సన్మార్గంలో నడవాలని ఆయన కోరారు. అదేవిధంగా ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి మాట్లాడుతూ... బక్రీద్ పండగ అంటే ఇతరులకు సహాయం చేయడమని, నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ఆ తత్వాన్ని అవలంబిం చుకొని ముందుకు సాగాలని అన్నారు. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరి ప్రతి మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని అన్నారు. పవిత్రమైన బక్రీద్ పండగను ముస్లిం సోదరులు అందరు ఐక్యమత్యంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ముస్లీం సోదరుకుల శుభాకాంక్షలు తెలిపిన వారిలో పీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, మాజీ ఛైర్మన్ విశ్వం, రఘు, జమ్రుద్‌ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, యువ నాయకుడు సుధీర్ తదితరులు ఉన్నారు.

### దైవభక్తి త్యాగనిరతికి ప్రతిరూపం బక్రీద్

**నందిగామ, జూన్17, ప్రభాతవార్త** దైవభక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పర్వదినం ప్రతీకగా నిలుస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని తనతో పాటు చదువుకున్న నందిగామ తోటి మిత్రలుకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడిపై విశ్వసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని మనకున్న దాంట్లో లేనివారికి పంచిపెట్టాలనే గొప్ప సందేశాన్ని మానవాళికి తెలియజెప్పిందన్నారు. ఈ వేడుకల్లో పూర్వ స్నేహితుడు అబ్దుల్ గని ఎంపిటిసి కొమ్ము కృష్ణ చందు తిరుపతిరెడ్డి చాకలి నరసింహులు ఎర్రగారి రమేష్ తడకల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



ముస్లీంలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శంకర్



పూడూరు మండలంలో బక్రీద్ వేడుకలను జరుపుకుంటున్న ముస్లీం సోదరులు

### కొడంగల్‌లో బక్రీద్ పండుగ వేడుకలు

**కొడంగల్,జూన్ 17ప్రభాతవార్త** బక్రీద్ పండుగను పురస్కరించుకొని వేడుకలను ముస్లీం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు.కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్,బొంరాస్‌పేట్,దౌల్తాబాద్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో ముస్లీం సోదరులు ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు.ఈద్గాలో మత గురువులు బక్రీద్ పండుగ విశిష్టతను వివరించారు.బక్రీద్ పండుగ ముస్లీంల యొక్క పవిత్ర పండుగ అని,ఇబ్రహీం త్యాగం,అల్లాను విశ్వసించేవారి భక్తిని గుర్తు చేసే రోజు త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ పండుగ అంటూ మత గురువులు వివరించారు.కొడంగల్ పట్టణంలోని జామే మసీదు నుంచి ముస్లీం సోదరులు ర్యాలీగా వెళ్ళి ఈద్గాకు చేరుకొని సామూహిక ప్రార్ధనల్లో పాల్గొన్నారు.అనంతరం ఒకరికొకరు అలింగనంతో బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాగా బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ పార్టీల రాజకీయ నాయకులు ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు ఎండీ. యూసుఫ్,కాంగ్రేస్ పార్టీ మండల అద్యక్షులు నందారం ప్రశాంత్,ఎండీ.ముస్తాక్,కాంగ్రేస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అద్యక్షులు అసీఫ్‌ఖాన్,మాజీ ఉపసర్పంచ్ ఎస్.గౌసన్, ఎంఐఎం తాలూకా అద్యక్షులు ఎస్కే.గుల్షన్ తదితరులు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



ఘట్‌కేసర్ శివారెడ్డిగూడ ఈద్గాలో ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న మున్సిపల్ వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి తదితరులు

### కొడంగల్ మండల పరిధిలో..

బక్రీద్ పండుగను పురస్కరించుకొని కొడంగల్ మండల పరిధిలోని రుద్రారం,అంగడిరైచూర్,పర్సాపూర్, హస్నాబాద్,రావులపల్లి,పెద్దనందిగామ తదితర గ్రామాల్లో ముస్లీం సోదరులు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.బక్రీద్ పండుగ సందర్భంగా ఆయా గ్రామల్లోని ఈద్గాల్లో ముస్లీం సోదరులు సామూహిక ప్రార్దనలు నిర్వహించి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు అనంద్‌రెడ్డి, సయ్యద్ అంజద్,మల్లేషం, భీమయ్య,సంజీవ్‌రెడ్డి ముస్లీం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

### పూడూరు మండలంలో..

**పూడూరు,జూన్ 17, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో ముస్లీం సోదరులు సోమవారం బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లీం సోదరులు ఉదయం ఆయా గ్రామాల్లోని ఈద్గాలకు వెళ్లి మత గురువుల అద్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూడూరు, చెన్‌గోముల్, మన్నెగూడ, కడ్మూరు, కంకల్,పెద్ద ఉమ్మెంతాల్,రాకంచెర్ల,మేడిపల్లి కలాన్, మంచన్‌పల్లి, నిజాంనేట్ మేడిపల్లి,తుర్క ఎన్కెపల్లి,అంగడి చిట్టంపల్లి తదితర గ్రామాల్లో ఈద్గాలయందు ప్రార్థనలు చేసిన అనంతరం హిందువులు,ముస్లీంలు కుల మతాలకు అతీతంగా ఒకరికొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు రకాల వంటకాలను కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి విందులో పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్‌లో ఘనంగా బక్రీద్..

**ఘట్‌కేసర్, జూన్ 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో సోమవారం ముస్లీం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. త్యాగనిరతిని, ధర్మ నిబద్ధతను, దైవ భక్తిని చాటే 'ఈదుల్ అజహ్' సందర్భంగా భక్తి, శ్రద్దలతో నిర్వహించారు. ఘట్‌కేసర్ పట్టణంలోని బాలాజీనగర్, గాంధీనగర్, ఇడబ్లు ఎస్‌కాలనీ, శివారెడ్డిగూడతో పాటు కొండాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, చౌదరిగూడ, మక్తా, సాదత్‌ఆలీగూడ తదితర గ్రామాల్లో బక్రీద్‌ను ఘనంగా జరిపారు. బకర్ అంటే జంతువని, ఈద్ అంటే పండుగ అన్ని అంటారు. జంతువును ఖుర్బానీ (దానం) ఇచ్చే పండుగ కావడంతోనే ఈదుల్‌ఖుర్బానీ అని కూడా చెబుతారు. ఘట్‌కేసర్ పట్టణంతో పాటు పలు గ్రామాల్లో మేకపోతేళ్లను ఖుర్బానీ చేసి ముస్లీం సోదరులు బంధు, మిత్రులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఈద్గాలు, మస్జీదుల్లో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్ధణలు జరిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని ఈద్గాలో ముస్లీంలు భక్తితో సాముహిక ప్రార్దణలు నిర్వహించారు. మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు బండారి అంజనేయులు, బేతాల నర్సింగ్‌రావు తదితరులు ఈద్గా వద్దకు వచ్చి ముస్లీం సోదరులను ఆలింగం చేసుకొని ఈద్ ముభారక్ తెలియజేశారు. ఈద్గా, మస్జీదుల ఆవరణలో ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. చెంగిచర్ల కభేళా నుంచి పెద్దసంఖ్యలో గొర్రెపొటేళ్లను కొనుగోలు చేసి వాహనాల్లో వివిధ ప్రాంతాలకు తరలించారు.

### శామీర్‌పేట ఉమ్మడి మండలంలో..

**శామీర్‌పేట, జూన్ 17, ప్రభాతవార్త** శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లీం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగ జరుపుకున్నారు. సోమవారం శామీర్‌పేట మండలం, మూడుచింతలపల్లి మండలం, తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల్లో ముస్లీంలు బక్రీద్ పండుగ సందర్భంగ ఆయా గ్రామాల్లో ఈద్గాల వద్ద ముస్లీంలు ప్రార్థనలు చేసి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లీంలు బక్రీద్ పండుగను పురస్కరించుకుని అలయ్ బలయ్ చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లీంలు బక్రీద్ పండుగను సాంప్రదాయ బద్దంగ ఈద్గాల వద్ద ప్రార్థనలు చేసి పండుగను ఘనంగ జరుపుకున్నారు. సోదర భావంతో బక్రీద్ పండుగను జరుపుకోవటం జరిగిందని తెలంగాణ ఉద్యమకారుడు ఎండి అప్జల్‌ఖాన్ పేర్కొన్నారు. తెలంగాణలో బక్రీద్ పండుగకు ప్రత్యేకత ఉంటుందని ఆయన అన్నారు. శామీర్‌పేటలో ఈద్గా వద్ద జరిగిన బక్రీద్ పండుగ సందర్భంగ ప్రార్థన కార్యక్రమంలో ఎండి అప్జల్‌ఖాన్‌తో పాటు జామా మజీద్ సదర్ మమ్మద్ యూసుప్, హాజ్‌కమిటీ రాష్ట్ర మెంబర్ ఎండి ముజీబుద్దీన్, షఫీయుద్దీన్, సమీయుద్దీన్, మతిన్, చాంద్‌పాష, నజామ్, జానీ, ఉమ్మర్, నాసర్‌అలీ, అరాఫత్, అజం, ఇర్ఫాన్, నిసార్ ఆహ్మద్‌ఖాన్, ఇస్మాయిల్‌ఖాన్, ఎండి ఫరూక్, అజ్మత్, ఉబేద్, పలువురు ముస్లీం సోదరులు పాల్గొన్నారు. తూంకుంటలోని ఈద్గా వద్ద ముస్లీం సోదరులకు తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్ బి.రాంచందర్‌యాదవ్ పాల్గొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల్లో, మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో, తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల్లో ముస్లీంలు బక్రీద్ పండుగను ఘనంగ జరుపుకున్నారు.



ముస్లీం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న పీసీసీ సభ్యులు ఎండీ.యూసుఫ్



షాద్‌నగర్ ఈద్గా వద్ద శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి



చిన్ననాటి స్నేహితుడు అబ్దుల్‌గనికి ఈద్ ముబారక్ తెలుపుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



శామీర్‌పేట ఈద్గా వద్ద బక్రీద్ సందర్భంగా ప్రార్థనలుచేసి పాల్గొన్న ముస్లీం సోదరులు

## రైతు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : నర్సింహ

**కొడంగల్,జూన్ 17ప్రభాతవార్త** రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దళిత బహుజన శ్రామిక యూనియన్(డిబిఎస్‌యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు నరసింహ డిమాండ్ చేశారు.సోమవారం కొడంగల్ పట్టణంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ ఆద్వర్యంలో భూ సమస్యలు,రైతు సమస్యలు,కార్మిక సమస్యలపై ఏరా ్పటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తు దేశానికి వెన్నముకగా నిలుస్తున్న రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డిబిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం సాయిలు మాట్లాడుతు రైతుల భూములు ఫార్మా కకంపెనీలకు,మెడికల్ కాలేజీలకు గాను రైతుల అంగీకారం ఉంటేనే తీసుకోవాలని,అలా కాకుండా రైతుల నుంచి అక్రమంగా తీసుకుంటే డిబిఎస్‌యూ అద ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర కోషాధికారి నర్సింలు,రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జోగు రమేష్,నారాయణపేట్ జిల్లా కకార్యదర్శి ఏ.చిన్నయ్య,వికారాబాద్ జిల్లా కోషాధికారి వేరేష్,కొడంగల్,బొంరాస్‌పేట్,దుద్యాల మండలాల ప్రధాన కార్యదర్శులు సి.శేఖర్,టి.వెంకటేష్,వెంకటయ్య,ఎం.వెంకటమ్మ,నీటూరు ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిబిఎస్‌యూ నాయకులు

## కంభగిరి అందించిన సేవలు శ్లాఘనీయం

**ఘట్‌కేసర్, జూన్ 17, ప్రభాతవార్త:** పవర్‌గ్రిడ్‌లో సీనియర్ అధికారి కంభగిరి అందించిన సేవలు మరువలేనివని పవర్‌గ్రిడ్ డిజీఎం ఎం.చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లోని పవర్‌గ్రిడ్‌లో సీనియర్ అధికారి కంభగిరి పదవీ విరమణ సన్మానం నిర్వహించారు. పవర్‌గ్రిడ్ ఎస్‌సీ/ఎస్‌టీ/ఓబీసీ/మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ అద్యక్షులు ఎం.కంభగిరి పదవీ విరమణ ఉండటంతో పవర్‌గ్రిడ్‌లో ఉద్యోగులు బ్యాండ్‌మేళాలతో ఆయనను ఊరేగింపుగా తీసుకువచ్చారు. కమ్యూనిటీ హాలులో జరిగిన కార్యక్రమంలో డీజీఎం ఎం.చంద్రశేఖర్‌రెడ్డితో పాటు అధికారులు, ఉద్యోగులు కంభగిరి భారతీ దంపతులను పూలదండ, శాలువాలతో సన్మానించారు. పవర్‌గ్రిడ్‌లో ఉద్యోగం నిర్వహించిన తనకు కొన్ని సంవత్సరాల పాటు సహకారం అందించిన అధికారులు, ఉద్యోగులకు కంభగిరి కృతజ్ఞతలు తెలియజేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో క ంభగిరి సేవలను కొనియాడారు జ్ఞాపికలు అందజేసి వీడ్కోలు పలికారు. విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీ, అంకిత భావంతో పని చేసే ఉద్యోగులకు తప్పకుండా గుర్తింపు వస్తుందని డీజీఎం అన్నారు. ఈకార్యక్రమంలో ఉద్యోగులు, అసోసియేషన్ నాయకులు హెచ్.తిరుపతి, ఎం.రవిప్రసన్న, జి.మహేశ్, మాజీ సర్పంచ్ వేముల సంజీవగౌడ్, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

